విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

విశాలాంధ్ర-గుడివాడ : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని దానిని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఎన్‌జీవో హాల్ సమీపంలో ఏఐటీయూసీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల నేతృత్వంలో రాస్తారోకో నిర్వహించారు. రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విశాఖపట్నంలోని విశాఖ ఉక్కును ప్రైవేటైజేషన్ కాకుండా కార్మికులు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కేంద్రంలో పరిపాలిస్తున్న నరేంద్రమోడీ, రాష్ట్రంలో పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా కార్మిక ఉద్యోగ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుయన్నారు. సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేయుచున్న కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలకు సిద్ధంగా ఉండలని పిలుపునిచ్చారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి ముఠా కార్మికులకు కనీస అవసరాలు తీర్చడానికి ఏ విధమైన చట్టాలు చేయలేదన్నారు. ముఠా కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను బేషరతుగా పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ టి.తాతయ్య, జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిఫ్, సీపీఐ గుడివాడ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, కార్యదర్శి ఒఎల్ రావు, సిపిఐ నాయకులు మున్నంగి నరసింహారావు, కౌల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మ చిన్నకొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, పట్టణాధ్యక్షులు శేషు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సహాయకార్యదర్శి దుంపల వెంకటనరసింహస్వామి, వేణు,తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాము కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదాము జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరచిన గోదాము వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీ, గోదాముకు వేయబడిన తాళాలు, వాటి సీళ్లు కలెక్టర్ పరిశీలించారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీల్లో భాగంగా ఈరోజు కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, ఈవీఎం నోడల్ అధికారి/మార్కెటింగ్ ఏడి ఎల్. నిత్యానందం, బిజెపి, బీఎస్పీ, టిడిపి ప్రతినిధులు పంతం గజేంద్ర, ఎస్. బాలాజీ, బి. వంశీకృష్ణ, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపర్నెంట్ దుర్గా కిషోర్, డిటి శ్యామ్ కలెక్టర్ వెంట ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-కూచిపూడి : నేటి నుంచి (మార్చి ఒకటో తారీకు) ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, చీఫ్ సూపరిండెంట్ మహేష్ బాబు తెలిపారు. తొలి రోజు శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరానికి 175 మంది పిల్లలు హాజరవుతున్నట్లు, పరీక్షల నిర్వహణ కోసం 9 మంది ఇన్విజిలేటర్సును అధికారులు నియమించారని వెల్లడించారు. ఈ పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ఆదేశానుసారం కట్టుదిట్టమైన భద్రతల మధ్య, సీసీ కెమెరాల పర్యవేక్షణలో కొనసాగుతాయని వివరించారు. పరీక్షలు నిర్వహణ కేంద్రం వద్ద 144 సెక్షన్ కొనసాగుతుందని, ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షలకు అరగంట ముందుగా అనుమతి ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా గురువారం మధ్యాహ్నం పరీక్ష అధికారులకు సమావేశాన్ని నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈయనతోపాటు డిఓ ఏ శ్రీనివాసరావు పాల్గొన్నారు

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం వారి ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు, విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొందాలనే లక్ష్యంతో స్థానిక గుడ్లవల్లేరులోని వి.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సస్ కళాశాల, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వారి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం మొదట చిత్రం గ్రామంలో గ్రామ సర్పంచ్ అంకయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ రోజు చిత్రం గ్రామ సర్వేను నిర్వహించి గ్రామంలో మౌలిక సదుపాయలను తెలుసుకున్నారు. మూడవ రోజు చిత్రం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతను వివరించుతూ విద్యార్థులకు కొన్ని సరదా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. నాల్గవరోజు పెరటిలో గల మొక్కలకు గల ఔషధ గుణాలను వివరించి వాటి ఉపయోగాలను, వాటిని వాడడం వల్ల కలిగే లాభాలను పొందుపరచిన కర పత్రాలను పంపిణి చేసారు. ఐదవ రోజున మొక్కల పెంపకం వల్ల కలిగే ఉపయోగాలను చిత్రం గ్రామ ప్రజలకు వివరించారు. ఆరవ రోజున డిజిటల్ చెల్లింపులు, ఆన్లైన్ యాప్స్ గురించి, వివిధ ఆరోగ్య పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఆఖరి రోజున డాక్టర్ ఉప్పలపాటి. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి, గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరానికి ఉపయోగపడే కొన్ని ఔషధాలని ఉచిత పంపిణి చేసారు.ఈ కార్యక్రమంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యకపాలలో భాగంగా విద్యార్థులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నప్పుడు వివిధ జీవిత అవసరమైన నైపుణ్యాల గురించి కూడా నేర్చుకుంటారని, తద్వారా అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని అన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ యొక్క చురుకైన వాలంటీర్లు నిష్ణాతులైన సామాజిక నాయకులుగా మరియు సమర్థవంతమైన నిర్వాహకులుగా మారడంలో అనుభవాన్ని సంపాదిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రతినిధి వి. ఎల్. వినోద్ కుమార్ మరియు అధ్యాపకులు డాక్టర్ షేక్ అమీనా బీ, డాక్టర్ పి. రవీష, డాక్టర్ టి. ప్రశాంతి, డాక్టర్ బి. మోహన్ గాంధీ, డాక్టర్ టి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక నారాయణపురంలోని రామాలయం వద్ద గురువారం తాడిపర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రం శెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పడుతున్న ఇబ్బందులను అందరం కలిసి చర్చించుకుని ఉన్న మన సమస్యలను పరిష్కరించుకోవలసిన సమయం ఆసన్నమైనదని, ప్రతి ఒక్కరు మన కమిటీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు. మనందరం ఒక తాటిపైకి వస్తేనే మన సమస్యలు పరిష్కారమై ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, కర్నాటి అర్జున రావు, తాడిశెట్టి కాళీ, నక్క నాగమణి, రెడ్డి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక సరుకు రవాణా...

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2023-24) 33.54 మిలియన్ టన్నుల (ఎమ్‌టి) మొత్తం సరుకు రవాణాను చేసి గత ఏడాది 2022-23 ఫిబ్రవరి 27వరకు ఉన్న దానిని అధిగమించింది.గత సంవత్సరంలో డివిజన్ 33.54 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసి రూ.3912 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 27 వరకు రూ.3675.28 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.విజయవాడ డివిజన్ 2018-19లో అత్యధికంగా రూ.3968 కోట్ల సరకు రవాణా ద్వారా ఆదాయాన్ని సాధించగా ఈ ఏడాది ఇంకా అధిగమిస్తుందని అంచనా వేస్తున్నారు. నెలవారీ సగటు సరుకు రవాణా ఆదాయం రూ.340 కోట్లు,లోడింగ్ ట్రెండ్‌తో, సరుకు రవాణా ఆదాయంలో రూ.4000 కోట్ల మార్కును అధిగమించేందుకు డివిజన్ సిద్ధంగా ఉంది. డివిజన్ చరిత్రలో తొలిసారిగా వరుసగా రూ. 5000 కోట్ల మార్కును నమోదు చేయడం ద్వారా మరో మైలురాయి సాధనకు ముందుకు దూసుకుపోతోంది. ఇది పూర్తిగా డివిజన్ యొక్క ఉత్పాదక బృంద ప్రయత్నాలను ఏకీకృతం చేయడం, పెరిగిన వ్యాగన్ టర్న్-అరౌండ్ ,అన్ని విభాగాల మధ్య సరైన సమన్వయం కారణంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపుకు ముందు మునుపటి వార్షిక లోడింగ్ లక్ష్య గణాంకాలను అధిగమించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లిని సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ డి. నరేంద్ర వర్మ,కమర్షియల్,ఆపరేటింగ్ సిబ్బందిని అభినందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రికార్డు బద్దలు కొట్టిన సరుకు రవాణా పనితీరు,లోడింగ్ లక్ష్య గణాంకాలను అధిగమించడంలో కీలకపాత్ర పోషిస్తున్న బిడియు బృందాల కృషిని కొనియాడారు.

ఉత్సాహంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విజయవాడ, మాచవరంలోని మహాత్మాగాంధీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము చేసిన సైన్స్ మోడల్స్‌ను ప్రదర్శించారు. చంద్రయాన్-4, విండ్ మిల్, హ్యూమన్ రెసిపిరేటరీ సిస్టమ్, ఫైర్ అలారమ్, సర్ఫేస్ టెన్షన్, స్మోక్ బబుల్, నేచురల్ ప్రాసెస్ ఆఫ్ వాటర్ ప్యూరిఫికేషన్‌వంటి మోడల్స్‌తో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ హైదరాబాద్ మేనేజర్ రమాకాంత్, విజయవాడ బ్రాంచి మేనేజర్ శ్రీరామ్ శ్రీనివాస్, పీజీ డిపార్ట్‌మెంట్ హెడ్ డా? పి. శ్రీనివాస్, బల్విందర్, బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చారులత, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా? ఎస్.కె. షమీలా పర్వీన్ విద్యార్థులు చేసిన మోడల్స్‌ను పరిశీలించి వారిని అభినందించారు.

పురపాలక సంఘం మేనేజర్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-పెడన : పెడన పురపాలక సంఘం మేనేజర్ వాసా యోగేశ్వరరావు సేవలు ఎనలేనివని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి కొనియాడారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘం మేనేజర్ పదవి విరమణ సత్కార సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, ఫ్లోర్ లీడర్ బళ్ళ కోట గంగయ్య 1 వ వార్డు కౌన్సిలర్ బళ్ళ. పద్మావతి,13 వ కౌన్సిలర్ శ్రీమతి తిప్ప. లక్ష్మీ నరసమ్మ,17 వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్,20 వ వార్డు కౌన్సిలర్ కొనసం.కరుణ కుమారి,22 వ వార్డు కౌన్సిలర్ మెట్ల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ బి వెంకట రామయ్య, మరియు పురపాలక సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుల హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను అమలుపరిచిఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని ఏపీటిఎఫ్ యూనియన్ నేతలుమొవ్వ తహసిల్దార్ కార్యాలయంలో గురువారంనిరసన ప్రదర్శన చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగుల కు ఇచ్చిన హామీలను విస్మరించి జాప్యం చేస్తుందని, ఏ 11వ పిఆర్సి వెంటనే అమలు చేయాలని, ప్రతినెలా ఒకటో తారీకు జీతాలు పంపిణీ చేయాలనే తదితర డిమాండ్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ గోపాల్ రావుకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇవి రామారావు, కే సోమేశ్వరమ్మ, బి మాణిక్యాలరావు, జి భగవాన్, కే నాగరాజు, వై వి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

8,851 మందికి పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో మార్చి 1వ తేదీన 8851 మందికి రెండు కోట్ల 56 లక్షల 40 వేల రూపాయలు పంపిణీకి సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతానికి వలం టీర్లతో ఆఖరి విడతగా పంపిణీ చేయించే ఈ పింఛన్లను అవురిపూడిలో409, మంత్రి పాలెం లో 375, అయ్యంకిలో514, భట్లపెనుమర్రులో 553, చినముత్తేవిలో 368,కాజ-1లో 690,కాజ-2 లో 583, కోసూరులో 939, కూచిపూడిలో 605, మొవ్వ -1లో486, మొవ్వ-2లో 401, నిడుమోలు లో593,, పెదముత్తేవిలో 617, పెదపూడి లో 719, పెదసనగల్లు లో525, వేములమడలో 474వైఎస్ఆర్ పింఛన్ పంపిణీచేయనున్నారు.

క్రాస్వర్డ్ పజిల్‌పై పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ.వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆర్ట్స్ మరియుకామర్స్.విభాగాలు,ఇండియన్ బ్యాంక్.ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం క్రాస్ రోడ్ పజిల్ కాంపిటీషన్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. మాధవి అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ ప్రశాంత్ , మొవ్వ శాఖమేనేజర్ కృష్ణలతోపాటుసిబ్బంది పాల్గొంటున్నారు. పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డా. ఎం.సుందరరావు పర్యవేక్షణలోనిర్వహించిన ఈ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు . మొదటి బహుమతి క్రింద నాలుగు వేల రూపాయలు టీజీ కృష్ణ, ఎస్కే షారుక్.లకు, రెండవ బహుమతిగా మూడు వేల రూపాయలనగదు జి సందీప్ కుమార్ ,జీ నరేష్.లకు,తృతీయ బహుమతిగా కే రాజబాబు ఏ ఎస్ వి కృష్ణకుమార్లకు రెండు వేల రూపాయలు, ప్రత్యేక బహుమతులుగా500 రూపాయల చొప్పున ఎస్సార్ వైష్ణవి, రమ్య, అజయ్ కుమార్, ప్రభాకర్ లకు ఒక్కొక్కరికి అందజేశారు.

పసుమర్తిరమణకు డాక్టరేట్

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధానాచార్యులుడాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో"కూచిపూడి నృత్యోద్ధిష్ఠ నారాయణ తీర్థులు, క్షేత్రయ్య రచనలు పరిశీలన"అంశంపై పరిశోధన చేసిన నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి వెంకటరమణ డాక్టరేట్.పట్టా తీసుకున్నారు. ఆయనకు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవం సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలోకులపతి గానున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదగా పట్టా తీసుకున్నారని ప్రధానాచార్యులు వేదాంతం రామలింగ శాస్త్రి గురువారం విలేకరులకుతెలిపారు. ఆమెతోపాటు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కిషన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పసుమర్తి సీతారామయ్య కుమారుడైన పసుమర్తివెంకటరమణను పలువురు గ్రామస్తులు, మార్చార్యులు అభినందించారు.

ఉయ్యూరులో శిడిబండి ఉత్సవం.

విశాలాంధ్ర-ఉయ్యూరు: స్థానికంగా ప్రసిద్ధగాంచిన పారుపూడి శ్రీవీరమ్మతల్లి, కనక చింతయ్య తిరునాళ్ళలో కీలకఘట్టమైన శిడిబండి ని గురువారం భారీగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు, స్థానికులు హాజరుకావడంతో ఉయ్యూరు పట్టణం కిక్కిరిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకపోవడం తో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. డీఎస్పీ జయసూర్య పర్యవేక్షణ లో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఈ ఏడాది శిడిబండిని నిర్వహించారు.

తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ ఒణికింది : కొనకళ్ల

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ వణికిందని మాజీ ఎంపీ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయని, నిన్న జరిగిన టీడీపీ, జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి లోని జగన్, వైసీపీ నేతలకు వణుకు మొదలైంది అన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం అని, టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదు, 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అన్నారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది,రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలి అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని,టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించారన్నారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారని, వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడు అన్నారు.వైనాట్ 175 అంటున్నాడు జగన్ రెడ్డి, ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం? ఆయన ఏం సాధించారు?జాబ్ క్యాలెండర్ ఎక్కడ? డీఎస్సీ ఎక్కడ? ఉచిత ఇసుక ఎక్కడ? వైనాట్ పులివెందుల?పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదు.రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉంది.ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం, సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం,పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తాం!టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్.. టీడీపీ విన్నింగ్.. వైకాపా ఖాళీ అన్నారు.

ఎంపీఏ విద్యార్థులకు బంగారు పతకాలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యకళా పీఠం లో 2022-23 సంవత్సరాలలో పరీక్షలకు హాజరైన ఎం పి ఏం విద్యార్థుల లో నలుగురుకుబంగారు పతకాలులభించినట్లు ఆ కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి గురువారం విలేకరులకు తెలిపారు. విశ్వవిద్యాలయం కులపతి, తెలంగాణ ప్రభుత్వ గవర్నర్ ప్రభుత్వ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్ చేతుల మీదగా వారు బంగారు పతకాలను అందుకున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కులపతి తమిళసై సౌందర్య రాజన్తోపాటు ఉపగలపతి ఆచార్య టి కిషన్ రావు, రిజిస్టర్ ఆచార్య భట్టు రమేష్ బాబు, కళా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు ప్రిన్సిపాల్ తో పాటు ఎంపీఏ క్లాస్ అధ్యాపకులు డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ అభినందించారు

జాతీయ సైన్సడే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్థానిక కానూరులోని నారాయణ ఒలంపియాడ్ స్కూలతో జాతీయ సైన్స్ దినోత్సవ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కొని సైన్స్ ఎక్స్ పో జరిగింది. ఈ సైన్స్ ఎక్స్ పో లో విద్యార్థిని- విద్యార్థులు తమ ప్రతిభలతో సైన్స్ ప్రాజెక్టులను తామే స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినవారు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ చేసిన సేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు . విద్యార్థిని. విద్యార్థులు సైన్స్ ఎక్స్ పోకు చూపిస్తున్న ఆసక్తి అభినందనీయమని, విద్యార్థుల మేధాశక్తితో తయారుచేసిన డెమో మనిషి యొక్క మేధాశక్తి దాగున్న బ్రైన్ నుంచి కంటిచూపు వరకు సైన్స్ లో దాగున్న ఆశ్చర్యకరమైన విషయాలను తెలియజేస్తున్న విద్యార్థులకు కృతజ్ఞతలు అని విజ్ఞానశాస్త్రం వైపు మరెన్నో అడుగులు వేయాలని అతిథులుగా విచ్చేసిన ఎ. జి. యం. మురళీ' కిషోర్ గారు అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కో- ఆర్డినేటర్ ముల్లారెడ్డిగారు, ప్రిన్సిపల్ రాజశేఖర్ గారు, ఎకడమిక్ డీన్ వరప్రసాదు లు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని- విద్యార్థులకు అందరికి కృతజ్ఞతలు అభినందనలు తెలియ జేసారు.

వర్లరామయ్యకు పరామర్శ

విశాలాంధ్ర పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విజయవాడ తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండలంలోని దూళ్ళవానిగుడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దూళ్ల జమ్మి బాబు, మదిరి అభిమన్యుడు, మేడేపల్లి కుమార్ లతో వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి రామయ్యను త్వరగా కోలుకోవాలని రాబోయే శాసనసభ ఎన్నికలలో పామర్రు నియోజకవర్గం టిడిపి గెలుపు విజయోత్సవ సభలో పాల్గొనాలని వినయ విధేయతతో రామయ్యను కోరినట్లు జెమ్మి బాబు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.

గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాబోయే ఎన్నికలు దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందు చర్య గా ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించుట మా భాధ్యత ని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు.బుధవారం రాత్రి పెనుమత్స గ్రామంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిశ యాప్,సైబర్ నేరాల పై అవగాహన ఆయా గ్రామాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారు పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ప్రజల్లో పోలీసులంటే భయం పోవాలని వారిపై విశ్వసనీయత కలిగే విధంగా ప్రజలు అందరూ సహకరించాలని ఏలాంటి ఇబ్బంది వచ్చినా పోలిస్ సేవలు ఉపయోగించు కోవాలని శ్రీనివాస్ కోరారు.

'చలో బాపట్ల' విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడివాడ : మాల మహాసభ పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ అధ్వర్యంలో మార్చి 3వ తేదిన హలో మాలా ఛలో బాపట్లలో జరిగే పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ మల్లేల వెంకట్రావు అధ్వర్యంలో నిర్వహించే యస్‌సి వర్గీకరణ వ్యతిరేక మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్‌రాజు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం సమీపంలో హలో మాల - ఛలో బాపట్ల పోస్టరును అవిష్కరించారు, ఈ సందర్భంగా ఫ్రాన్సిస్‌రాజు మాట్లాడుతూ మార్చి 3వ తేది సాయంత్రం 4గ॥లకు బాపట్లలోని క్రిష్టియన్ గ్రాండ్స్‌లో పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ మల్లేల వెంకట్రావు అధ్వర్యంలో నిర్వహించే యస్‌సి వర్గీకరణ వ్యతిరేక మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని దళిత సంఘాలు పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు పునరుద్ధరణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : పాత ఎడ్లంక గ్రామానికి త్రాగు నీటిని పంచాయితీ సిబ్బంది పునరుద్ధరించారు. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి త్రాగు నీరు నిమిత్తం అవనిగడ్డ పంట కాలువ నుండి పైప్‌లైన్ ద్వారా త్రాగు నీరు అందిస్తున్నారు. ఈ క్రమంలో భారీ వాహనాల రాకపోకలకు నేల కుంగి మంచినీటి పైప్‌లైన్లు పగిలిపోవడంతో రెండు రోజులుగా త్రాగునీటికి తీవ్రంగా అంతరాయం ఏర్పండింది. సర్పంచ్ నాంచారమ్మ ఆధ్వర్యంలో మంచి నీటి పైప్‌లైన్‌కు మరమత్తులు నిర్వహించి గురువారం సాయంత్రం గ్రామస్థులకు మంచినీటి సౌకర్యాన్ని కల్గచేశారు.

విద్యానికేతన్‌లో రెడ్ డే

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్‌లో రెడ్ డే ప్రొగ్రామ్‌ని నిర్వహించారు. గురువారం విద్యానికేతన్ విద్యా సంస్థలలో నర్సరీ నుండి 2 వ తరగతి వరకు గల విద్యార్థుల మధ్య రెడ్ డే ప్రోగ్రామ్‌ని నిర్వహించగా చిన్నారులంతా యర్రని దుస్తువులు ధరించి ఎర్రటి పండ్లు, ఎర్రటి బెలూన్‌లతో, ఆట పాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కేరింతలు కొడుతూ గడిపారు. విద్యా సంస్థల డైరెక్టర్ పి లంకమ్మ ప్రసాద్ రెడ్ డె యొక్క విశిష్ఠతను చిన్నారులకు తెలియచేశారు.

డిస్నీల్యాండ్‌లో కబేళా వద్దు

విశాలాంధ్ర-విజయవాడ: డిస్నీల్యాండ్ స్థలంలో కళాబే ఏర్పాటు చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం, నగర పాలక సంస్థ వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ, సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. డిస్నీల్యాండ్ వద్ద పెడుతున్న కబేళను తరలించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం సంయుక్త ఆధ్వర్యంలో డిస్నీల్యాండ్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు మాట్లడుతూ సింగ్ నగర్ వాంబే కాలనీ ప్రాంతాల్లో వామపక్షాలుగా పోరాటాలు చేయనిదే ఏ ప్రభుత్వం దిగి రావటం లేదన్నారు. గతంలో ఎక్సెల్ ప్లాంట్ తీసేయాలని పోరాటాలు చేసి తీయించామని, తర్వాత చెత్త డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు అనేక ధర్నాలు, పోరాటాలు చేయటం జరిగిందన్నారు. ఆ సందర్భంగా అరెస్టులు అయినా కూడా వదలకుండా ఎంతో కృషి తర్వాత దాన్ని కూడా దాదాపు సాధించగలిగాం అన్నారు. చేపల మార్కెట్‌ని పెడతానంటే వ్యతిరేకించటం జరిగిందన్నారు. ఇప్పుడు మళ్లీ డిస్నీల్యాండ్‌లో కబేళ పెడతానని ప్రభుత్వం పావులు కదుపుతుందన్నారు. వైసీపీ కౌన్సిల్లో మెజారిటీ ఉందని తీర్మానం చేశారని తెలిపారు. కబేళా నుండి వచ్చే దుర్వాసన వల్ల చుట్టుపక్కల నివసించే వారు అనారోగ్యం పాలవుతారని చెప్పారు. ప్రజలకు ఎంతో అసౌకర్యం ఏర్పడుతుందన్నారు. సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు మాట్లాడుతూ ఈ 57 ఎకరాల స్థలాన్ని ఇళ్లులేని పేదవారికి పంచమని, ఇల్లు కట్టుకోలేని వారికి ఒక ఐదు లక్షలు సహాయం చేస్తే ఇల్లు కట్టుకొని ఆనందంగా ఉంటారని సీపీఐ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కబేళా పెడతాం అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎటువంటి కేసులకి భయపడేది లేదని, ఇప్పటికే ఎన్నో కేసులు కోర్టులో నడుస్తున్నాయన్నారు. ప్రజల కోసం అలుపెరగక పోరాడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర నాయకులు దోనేపూడి కాశీనాథ్, సీపీఎం సెంట్రల్ కార్యదర్శి భూపతి రమణ, సిహెచ్ శ్రీను, సీపీఐ స్థానిక నాయకులు కంది ఆదినారాయణ, పాపారావు, సింహాచలం, కన్నయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సంక్షేమ బోర్డును సాధించాలి

విశాలాంధ్ర-విజయవాడ: వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పోరాటాల ద్వారా నిలబెట్టుకోగల్గుతామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం దేశవ్యాప్త పిలుపులో భాగంగా బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల సమితుల ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు సోనా రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కొత్త ఇసుక పాలసీ తీసుకురావటంతో ఇసుక లభించక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని గుర్తు చేశారు. పనులు దొరక్క అప్పులపాలై 32 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసిన 12 రకాల సంక్షేమ పథకాలు ప్రస్తుతం అమలు కావటం లేదన్నారు. బోర్డు చైర్మన్‌గా ఉన్న రాష్ట్ర కార్మిక శాఖా మంత్రిగాని, బోర్డు సభ్యులు గాని ప్రభుత్వాన్ని అడగటం లేదన్నారు. రాష్ట్రంలో 40వేల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా 600 కోట్ల రూపాయలు దారి మళ్లించారని బోర్డు వర్కింగ్‌లోనే ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం 1600 కోట్లు దారి మళ్లించిందని సంక్షేమ బోర్డును పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. 22 లక్షల మంది కార్మికులు ఒక్కొక్కరు రూ.170 చెల్లించగా ప్రభుత్వం వద్ద దాదాపు రూ.250 కోట్లు ఉన్నాయని తెలిపారు. కార్మికుల కట్టిన డబ్బులైనా ఇవ్వాలని లేబర్ కమీషనర్లకు, ప్రిన్సిపల్ సెక్రటరీలకు ఎన్నిసార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా వైసీపీ పెద్దలు వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఏ రాజకీయ పార్టీ అయితే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి అమలు చేస్తుందో ఆ పార్టీకే భవన నిర్మాణ కార్మికులు అండగా ఉంటారని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని వారివారి మ్యానిఫెస్టోలో పొందుపర్చాలని కోరారు. ఏఐటీయూసీ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌ల మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టాన్ని రూపొందించిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ విజయవాడ నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు, బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్‌వీ రమణ, ఎల్.శివకుమార్, రామస్వామి, ప్రభుదాసు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఆర్టీసీ డిఎం మొండి వైఖరి నిరసిస్తూ ఈయూ ధర్నా

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ మొండివైఖరిని నిరసిస్తూ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు డిపో ఎదుట ధర్నా చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం అనేకమార్లు మెమోరాండం లు ఇచ్చి జిల్లా మరియు జోనల్ కమిటీలు కలిపి ధర్నా నిర్వహించినప్పటికీ డిపో మేనేజర్ ఏ మాత్రం స్పందించటం లేదని తెలిపారు. ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తున్న అధికారులపై ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినప్పటికి వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. అక్రమ ఓ డి లు రద్దుచేయకుండా, పల్లెవెలుగు సర్వీసుల టైమింగ్స్ మార్చకుండా మరియు అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించకుండా సూపవైజర్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఉద్యోగులను పలు ఇబ్బందుల కు గురి చేస్తున్నారని అన్నారు. డిపోమేనేజర్ మొండివైఖరి నిరసిస్తూ గురువారం ఉదయం 10-30 గంటలకు జగ్గయ్యపేట డిపోలోని ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో గేటు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. 4 వ తేది సోమవారం నుండి రిలే నిరాహారదీక్షలు చేస్తూ సహాయ నిరాకరణ చేస్తామని హెచ్చరించారు. గత నాలుగు నెలలగా డిపోలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, డ్రైవర్ల మీద పోలీస్ కేసులు పెడుతూ ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తున్న చార్ట్ బుకింగ్ టీఐ -3 ని వెంటనే తొలగించాలని, అక్రమ ఓ డి లను రద్దు చేయాలని, ప్రభుత్వాసుపత్రి సిక్కుకు జీతాలు ఇవ్వాలని, రద్దు చేసిన సర్వీసులను తిప్పాలని, విజయవాడ రూట్ లోని పల్లెవెలుగు సర్వీసుల టైమింగ్స్ వెంటనే మార్చాలని, వెహికల్ కండిషన్ మెరుగుపరచాలని, ఉద్యోగులపై సూపర్వైజర్ల వేధింపులు మానుకోవాలని తదితర డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని కోరారు . ఈ ధర్నాలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు, డిపో అధ్యక్షులు కళ్యాణం కృష్ణారావు, రీజనల్ నాయకులు ఎస్.కె ఇమామ్ , డిపో కార్యదర్శి, ఆనంద్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి సాంబశివరావు, జిలాని మరియు అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం : మేయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు నగర మేయర్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక భవానిపురం 120 సచివాలయం హరిజవాడ నగర పాలక సంస్థ కమ్యూనిటీ హాల్‌లో గురువారం జరిగిన మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 40, 41వ డివిజన్లు మహిళలకు బ్యాచ్‌కు 30 మంది చొప్పున రెండు బ్యాచ్‌లకు కుట్టు మిషన్లు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందే అవకాశం ఏర్పడటంతో పాటు మహిళా సాధికారతకు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. మార్చ్ ఒకటి నుండి మొదలవుతున్న కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం మూడు నెలల వరకు ఉంటుందని ఆ మూడు నెలల్లో మహిళలు కుట్టులో నైపుణ్యతను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడున్న ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్‌లు ఆంజనేయరెడ్డి, మొహమద్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని ఈవీఎంలను భద్రపర్చిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్ట నిఘా ఉండాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. రాజకీయ పార్టీల సమక్షంలో గోదాములోపల భద్రపర్చిన ఈవీఎం యంత్రాలు బీయులు, సీయూలు, వీవీ ప్యాట్‌లు, అక్కడి భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల కలెక్టర్‌తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ దుర్గప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ నుంచి ఆంజనేయరెడ్డి, టీడీపీ రామయ్య, బీఎస్పీ వినోద్‌కుమార్, బీజేపీ పీవీ శ్రీహరి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ నూరు శాతం పూర్తి కావాలి

డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ నూరు శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా కో-ఆర్డినేటర్‌తో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఈ-కేవైసీ(బయో మెట్రిక్) యాప్ డౌన్‌లోడ్ తదితర అంశాలపై కలెక్టర్ గురువారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య భద్రతను హక్కుగా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలు, మధ్య తరగతి ప్రజలకు రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు ఉద్దేశించిన డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ జిల్లాలో నూరు శాతం పూర్తి కావాలన్నారు. వలంటీర్ల ద్వారా ఈ-కేవైసీ ఆధారంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్డుల పంపిణీ జరగాలన్నారు. వివిధ కారణాలతో కార్డులపై కుటుంబ యజమాని ఫోటో ప్రచురణ కాని వాటిపై సంబంధిత యజమాని ఫోటో సేకరించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల్లో మార్పు, చేర్పులకు అవకాశం ఉందని, అవసరమైతే కొత్తవారిని కూడా జత చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కో-ఆర్డినేటర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 5 లక్షల 82 వేల 423 ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 4 లక్షల 11వేల 790 కార్డుల పంపిణీ పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 32 వేల 160 కార్డుల్లో 20 వేల వరకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవి, డెత్‌కు సంబందినవి ఉన్నట్లు వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ డా.పీ.సంపత్‌కుమార్, ఎపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

జై భీమ్‌రావ్ భారత్‌పార్టీలోకి దస్తగిరి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పులివెందుల నుంచి దస్తగిరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ తెలిపారు. గురువారం విజయవాడలో కేంద్ర పార్టీ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ సమక్షంలో దస్తగిరి పార్టీలో చేరటం వెంటనే ఆయన ను పులివెందుల పార్టీ అభ్యర్థిగా నియమించటం చకచకా జరిగిపోయి. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ దస్తగిరిని తమ పార్టీలోకి సాదరంగా అహ్వానం పలుతున్నామన్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి జగన్ పోటీ చేసే పులివెందులలో ఆయనకు పత్యర్థిగా దస్తగిరి పోటీ చేస్తున్నారన్నారు.ఆయనను అఖండ మెజారిటీతో పులివెందుల నుండి గెలవగరు అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర జై భీమ్ రావ్ భారత్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖమ్మం జిల్లాకు చెందిన కొప్పుల శ్రీనివాస్ నియామకం చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానంతో గళం విప్పుతామని కొప్పుల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో రాబోయే కాలంలో అధికారాన్ని చేపడతామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కొప్పుల శ్రీనివాస్ నియామకం పట్ల తెలంగాణ రాష్ట్రంలో పలు ఉద్యమ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు..

లలితా దేవి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-వీరులపాడు: లలితా దేవి పంచాయత ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం వీరులపాడు మండలం నరసింహారావు గ్రామంలోని అగస్త్య పీఠము లో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి సుగుణానంద, వేదమాత(ప్రీతి) మరియు ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో 108 కలషాలతో 108 దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ఎంఎల్సీ మొండితోక అరుణ్ కుమార్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను పాల్గొన్నారు.కాళహస్తి కళాకారులచే అలంకరించిన లలితా త్రిపుర సుందరి దేవీ విగ్రహం ప్రత్యేకంగా ఆకర్షిస్తుండటంతో భక్తులు పారవశ్యంలో మునిగిపోయారు.భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

మద్యం మత్తులో కత్తితో దాడి

– మైనర్‌తో పాటు ముగ్గురికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మద్యం మత్తులో బంధువులపై కత్తితో దాడి జరిగింది. ఈ దాడిలో మైనర్‌తో పాటు మరో ముగ్గురుకి తీవ్రగాయాలైయ్యాయి. ఈ ఘటన గురువారం విజయవాడ గణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం మురళినగర్ కట్టకు చెందిన మోరంపూడి రాజేష్‌కుమార్ అతని బాబాయే పెద్ద కర్మ కార్యక్రమాన్ని కుమారుడు అఖిల్(15), సోదరుడు ప్రశాంత్‌కుమార్‌లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి బంధువులంతా హాజరైయ్యారు. అందులో ప్రేమ్‌కుమార్ మద్యం మత్తులో రాజ్‌కుమార్‌తో గోడవపడ్డాదు. అక్కడే ఉన్న కత్తి తీసుకుని రాజేష్‌కుమార్, అఖిల్, ప్రశాంత్‌కుమార్‌లపై విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈదాడి ఆపే ప్రయత్నంచగా కుమార్‌స్వామి కూడా తీవ్రగాయాలైయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : ఇండియన్ బ్యాంకు సౌజన్యంతో సంఘమూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై క్విజ్ పోటీలు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశాలతో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. పిల్లలు చిన్నతనం నుండే ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన కలిగేందుకు ఇటువంటి పోటీలో దోహదపడతాయని ఆయన తెలిపారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కావేరి, హారిక లు మొదటి స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకి గురువారం సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని. సంక్షేమ బోర్డులో వందల కోట్ల రూపాయల నిధులు ఉన్నా భవన నిర్మాణ కార్మికులకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు కావడం లేదు. 1214ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తూ మెమోలు జారీ చేయడం శోచనీయం. మెమో 1214ను వెంటనే రద్దు చేసి భవన నిర్మాణ కార్మికులకు మునుపటిలా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో 23 లక్షల మందికి పైగా కార్మికులు నమోదయ్యారు. 2007 నుంచి సంక్షేమ బోర్డు ద్వారా పలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఉద్దేశించిన సెస్ చట్టం ప్రకారం నిర్మాణ కార్మికుల నుండి రిజిస్ట్రేషన్ మరియు పునరుద్దరణ రుసుముల రూపంలో సంక్షేమ బోర్డు వందల కోట్లు మరియు నిర్మాణ యజమానుల నుండి 1 శాతం నిధులు వసూలు చేసింది. కానీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఈ నిధులు లేవు. నిధులున్నాయన్న సాకుతో రాష్ట్ర ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుతో వందల కోట్ల రూపాయలను ఇతర అవసరాలకు మళ్లించింది. ఇది చట్టరీత్యా నేరం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పనిచేయాలి. దారి మళ్లించిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే వాటిని ఖర్చు చేయాలి. బోర్డు నిధులతో మరిన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలి. భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 1214ను వెంటనే రద్దు చేయాలన్నాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి పెనుగంచిప్రోలు మండల కార్యదర్శులు షేక్ గౌస్ మియా, బి.రాము, డి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్. రామనాథం ఓర్సు అంకుల్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో 'రాన్' అవుట్‌లెట్ ప్రారంభం

– సినీ నటి నేహా శెట్టి సందడి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫ్యాషన్ ప్రియుల మనస్సు దోచే 'రాన్' అవుట్‌లెట్‌ను విజయవాడ బెంజ్ సర్కిల్ దగ్గరలోని వీఎస్ఎన్ మాల్‌లో డీజే టిల్లు ఫేమ్, సినీ నటి నేహా శెట్టి గురువారం ప్రారంభించారు. రాన్ యూ ఎస్ పీ ఎల్ (యూనివర్సల్ స్పోర్ట్స్‌బిజ్ ప్రైవేట్ లిమిటెడ్) యాజమాన్యంలో ఉంది. ఇది భారతదేశంలో ఫ్యాషన్ మార్గదర్శకులైన అంజనా రెడ్డిచే స్థాపించబడింది. ఈ సందర్భంగా నేహా శెట్టి మాట్లాడుతూ ఈ అవుట్‌లెట్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఫ్యాషన్ అంటే ఇష్టపడే వారికి ఇది సరైన ఎంపిక అవుతుందన్నారు. ఈ సందర్భంగా యూ ఎస్ పీ ఎల్ సహ వ్యవస్థాపకుడు, సీవోవో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాన్ దేశంలో 75 ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్‌లెట్‌లను కలిగి ఉందన్నారు. ఈ స్టోర్లో అధునాతన టీ-షర్టులు, షర్టులు, జీన్స్, స్లిమ్-ఫిట్ ప్యాంటులు, కార్గోలు, క్యాజువల్ జాకెట్లు, క్యాజువల్, సెమీ ఫార్మల్ గల 250 పైగా డిజైన్లు ఉన్నాయన్నారు. వీటి ధర రూ.999 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. రాన్ పురుషుల దుస్తుల కలెక్షన్ విరాట్ కోహ్లీ లేబుల్ డిజైన్ బృందంతో కలిసి రూపొందించారని చెప్పారు. ఈ బ్రాండ్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత శైలి, ఫ్యాషన్ సెన్సిబిలిటీలను ప్రతిబింబిస్తుందన్నారు.

అంకమ్మ తల్లి ఆలయ 7వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : మండలం కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామంలో కాపుల బజారు నందు వేంచేసియున్న అంకమ్మ తల్లి ఆలయ ఏడవ వార్షిక మహోత్సవమును గురువారం నాడు అత్యంత భక్తి శ్రద్దలతో అశేష భక్తజన సందోహం నడుమ వేదపండితుల మంత్రోచ్చారణాలతో వార్షిక మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి పవన్‌కుమార్ శాస్త్రీ ఆధ్వర్యంలో నలుగురు వేద పండితులచే విఘ్నేశ్వరుని పూజ, స్వస్తి పుణ్యాహ వాచానా, మంటపారాధన, 108 కళశములతో అభిషేకం, అమ్మ వారికి విశేషముగా రాజశ్యామల హోమము, మహా పూర్ణాహుతి, కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధికం సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కే. విజయబాబు, నూజివీడు, మైలవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్తలు బర్మా ఫణీబాబు, అక్కల రామ్మోహన్‌రావు, మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఉపాది కల్పన సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పోరంకిలోని హ్యాపీ మైండ్స్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం నిర్వహించిన మినీ జామ్ మేళాలో 12 ఎంపిక అయినట్లు జిల్లా ఉపాది కల్పన అధికారి విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మినీ జాబ్ మేళాలో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్‌డీబీ ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి 12 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్ఎస్‌డీసీ జిల్లా నియామక అధికారి మధు, స్కిల్ కాలేజ్ కో-ఆర్డినేటర్ శంకర్, కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిదులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL PRL DISTRICT JUDGE AT KOTHAGUDEM

MATOP No: 97 of 2023

Between:
Paka Venkatesham and others ... **Claim Petitioner**
And
Chennupati cargo carriers rep by Chennupati Vinay and others ... **Respondents**

To,
R1. Chennupati Vinay, S/o: Vazeer, Occ:owner of the crime vehicle. R/o: shop No.2/91 Mahendrnagr, Gollapudi, Vijayawada, Krishna dist.
R2. Manikyala Ravi Kumar, S/o Venkateswara rao, 36 years, Occ: Driver R/O: Plot 864 New Raja rajeswari peta, Watertank Road, Ajithsinghnagar, Vijayawada

NOTICE

Whereas the above named Claim petitioner filed the case for compensation, the claim petitioner filed the case due to Death in accident dated: **22-03-2023** at about **12-00** hours at near Pulluru cross road, Mylavaram, Krishna Dist. The claim petitioner filed for compensation against the respondents. Respondent No.**1&2.** not received any summons from the Hon'ble court, the Hon'ble courted ordered published the publication respondent No.**1&2** before the Hon'ble court on or before **21-03-2024** for your appearance or your appointed an advocate in the above case.

Hence you are hereby directed to appear before the above said court at **10-30A.M.** on: **21-03-2024,** either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)

B.MADHAVA RAO, A.A.PRASAD S.PRAVEEN KUMAR, B.DEVADAS, DODDA PRASAD, ADVOCATES KOTHAGUDEM

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL PRL DISTRICT JUDGE AT KOTHAGUDEM

MATOP No: 98 of 2023

Between:
Pagolu Johnson Praveen Kumar and others ...**ClaimPetitioner And**
Chennupati cargo carriers rep by Chennupati Vinay and others ...**Respondents**

To,
R1. Chennupati Vinay, S/o: Vazeer, Occ:owner of the crime vehicle. R/o: shop No:2/91 Mahendrnagr, Gollapudi, Vijayawada, Krishna dist.
R2. Manikyala Ravi Kumar, S/o: Venkateswara rao, 36 years, Occ: Driver, R/O: Plot 864 New Rajarajeswari peta, Watertank Road, ajithsinghnagar, Vijayawada.

NOTICE

Whereas the above named Claim petitioner filed the case for compensation, the claim petitioner filed the case due to Death in accident dated: **22-03-2023** at about **12-00** hours at near Pulluru cross road, Mylavaram, Krishna Dist. The claim petitioner filed for compensation against the respondents. Respondent No.**1&2.** not received any summons from the Hon'ble court, the Hon'ble courted ordered published the publication respondent No.**1&2** before the Hon'ble court on or before **21-03-2024** for your appearance or your appointed an advocate in the above case.

Hence you are hereby directed to appear before the above said court at **10-30A.M.** on: **21-03-2024,** either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)

B.MADHAVA RAO, A.A.PRASAD S.PRAVEEN KUMAR, B.DEVADAS, DODDA PRASAD, ADVOCATES KOTHAGUDEM

ఎఫ్టీపీసీ ఇండియా ప్రెసిడెంట్ చైతన్య జంగాకు ఆటా ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావల్సిందిగా ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ చైతన్య జంగాకు ఆహ్వానం లభించింది. జూన్ 7-9 తేదీల్లో అట్లాంటాలోని జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంటర్ నందు 18వ ఆటా కన్వెన్షన్, యూత్ కాన్ఫరెన్స్ జరుగనున్నాయి. ఈ మహాసభలకు పలువురు సినీ, రాజకీయ, క్రీడా, వాణిజ్య, కళారంగ ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆటా ప్రెసిడెంట్ మధు బొమ్మినేని తెలిపారు. తెలుగు సినీ ప్రతిభను ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తూ, మన సినిమాను ప్రపంచ సినిమాతో మమేకం చేసేందుకు కృషి చేస్తున్న చైతన్య జంగాను ఆటా మహాసభలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆటా కాన్ఫరెన్స్ కు ఆహ్వానం అందటం పట్ల చైతన్య జంగా సంతోషం వ్యక్తం చేశారు. తెలుగు సినీ, టీవీ రంగాల గొప్పదనాన్ని ఆటా వేదికగా ప్రపంచానికి చాటి చెబుతానని చైతన్య జంగా ఈ సందర్భంగా వెల్లడించారు. చైతన్య జంగాకు ఆటా ఆహ్వానం అందటం పట్ల బిగ్ బాస్ 6 ఫేమ్ షానీ, ఎఫ్టీపీసీ సెక్రెటరీ వీఎస్ వర్మ పాకలపాటి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రూ. 17999కి శాంసంగ్ గెలాక్సీ ఏ15 5జి కొత్త మెమరీ వేరియంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, కొత్త స్టోరేజ్ వేరియంట్, 6జీబీ ప్లస్ 128 జీబీ శాంసంగ్ గెలాక్సీ ఏ15 5జీని రూ. 16499 ధరకు విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త స్టోరేజ్ వేరియంట్ జోడింపు శాంసంగ్ గెలాక్సీ ఏ15 5జీని కొనుగోలు చేయాలని చూస్తున్న వినియోగదారులకు మరిన్ని ఎంపిక అవకాశాలను అందిస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ ప్రస్తుతం 8జీబీ ప్లస్ 256 జీబీ, 8 జీబీ 128జీబీ స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉంది. ఇది బ్లూ బ్లాక్, బ్లూ, లైట్ బ్లూ అనే మూడు ఆహ్లాదకరమైన రంగులలో వస్తుంది.

ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న కోల్గేట్ బ్రైట్ స్మైల్స్, బ్రైట్ ఫ్యూచర్స్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కోల్గేట్ తన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం, బ్రైట్ స్మైల్స్, బ్రైట్ ఫ్యూచర్స్ ద్వారా బిలియన్ స్మైల్స్‌ను అందించడానికి కట్టుబడి ఉంది. 1976లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ ప్రోగ్రామ్, భారతదేశంలోని 171 మిలియన్లకు పైగా పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసింది. అవసరమైన మౌఖిక సంరక్షణ అలవాట్లు, పొగాకు నివారణ అవగాహన, మౌఖిక ఆరోగ్యానికి మంచి పోషకాహారాన్ని ప్రోత్సహిస్తుంది. తన ప్రభావాన్ని మరింత బలపరిచే వ్యూహాత్మక చర్యలో, యునిసెఫ్, భారతదేశం ద్వారా పొదిగే పోషకాహారంపై ప్రఖ్యాత నాలెడ్జ్, రిసోర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ఇంపాక్ట్4న్యూట్రీషన్ తో కోల్గేట్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం 2025 నాటికి అదనంగా 10 మిలియన్ల పిల్లలను చేరుకోవాలనే ధైర్యమైన లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది.

3న రామారావు సంస్మరణ సభ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఐఎన్టీయు జాతీయ నాయకులు అయినా కామ్రేడ్ కూరపాటి రామారావు సంస్మరణ సభ మార్చి 3న రాఘవయ్య పార్క్ దగ్గర ఉన్న ఎంబివికె భవనంలో జరుగుతుందని ప్రతి ఒక్కరు జరిగే సభలో పాల్గొని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. గురువారం గాంధీనగర్లోని ప్రెస్‌క్లబ్‌లో సంస్మరణ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ జిల్లాలో ప్రింటింగ్, బైండింగ్స్ వర్క్, సామిల్లు వర్క్, రైస్ మిల్ తదితర రంగాల్లో కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో క్వారీ కార్మికులను సంఘటితం చేసి వారి హక్కుల కోసం అనేక పోరాటాల ఫలితంగా హక్కుల సాధించారన్నారు. విజయవాడ నగరంలో ఆటో కార్మిక సంఘాలతో ఆయనకు విడదీయలేని బంధం. పార్టీ ఎక్కడ బాధ్యతలు అప్పగిస్తే అక్కడ నిస్వార్థంగా పని చేశాడు. 2018లో పక్షవాతం వచ్చి మాట్లాడలేని పరిస్థితి ఏర్పడింది ఆనాటి నుంచి ఫిబ్రవరి 18 చనిపోయే వరకూ విప్లవోద్యమంలో తాను పోషించిన పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమం న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి ఎం. రామకృష్ణ, కనకారావు, శ్రీను, రమణ, రామచంద్రరావు జీకే తదితరులు పాల్గొన్నారు

సరికొత్తగా యాక్ట్ ఫైబర్ నెట్ సూపర్ యాప్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : బ్రాడ్ బాండ్ డిజిటల్ సేవల రంగంలో ఎసిటి ఫైబర్ నెట్ ప్రముఖ కంపెనీ, పరిశ్రమలో కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించే వినూత్న కార్యాచరణలతో పునః రూపకల్పన చేయబడిన మొబైల్ యాప్ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మా వినియోగదారుల సమయాన్ని గౌరవించడంతో పాటుగా ఇంటర్నెట్ సంబంధిత ప్రశ్నల కోసం సజావు పరిష్కారాలను అందించడం కోసం అంకితంభావంతో, ఎసిటి ఫైబర్నెట్ సూపర్ యాప్ ను ప్రవేశపెట్టిందనన్నారు. ఈ యాప్ మా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రాంప్ట్, యూజర్ ఫ్రెండ్లీ సులభంగా యాక్సెస్ చేయగల ఖచ్చితమైన పరిష్కారాలను అందించడానికి రూపొందించబడిందన్నారు. రీలాంచ్ గురించి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "యాక్ట్ ఫైబర్ నెట్ తో, ప్రతి ఉచ్చాయింట్లో అత్యుత్తమ కస్టమర్ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం అని చీఫ్ మార్కెటింగ్ కస్టమర్ ఎక్స్పీరియన్స్ ఆఫీసర్ మిస్టర్. రవి కార్తీక్ తన అనుభాన్ని వ్యక్తం చేసారు. ఈ కొత్త యాప్తో మా కస్టమర్లు త్వరగా యాక్ట్ ప్రయోజనాన్ని స్వీకరిస్తారని మేము నమ్ముతున్నామని ఆశాబావాన్ని వ్యక్తం చేసారు. ఏసిటీ సూపర్ యాప్ తో కొత్త డిజైన్ అనుభూతిని వినియోగదారులు పొందుతారన్నారు. మీ ఖాతాలను ట్రాక్ చేయడం, బిల్లులు చెల్లించడం, టిక్కెట్లను సమర్పించడం, కస్టమర్ సపోర్ట్ సంభాషణల్లో పాల్గొనడం, రిమైండర్లను సెట్ చేయడం ప్లాన్లను అప్గ్రేడ్ చేయడం వంటి ఇతర ఫంక్షన్లను సులభతరం చేస్తుందన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మరో10 కొత్త షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %ఒ% డైమండ్స్, తమ అంతర్జాతీయ విస్తరణ వ్యూహాలకు అనుగుణంగా, పది కొత్త షోరూములను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల చివరి వరకు షోరూముల సంఖ్యను 350కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారతదేశంలో, మహారాష్ట్రలో లాతూర్, సతారా మరియు నాగ్పూర్, కర్ణాటకలో కోలార్ మరియు వైట్‌ఫీల్డ్, రాజస్థాన్లో జైపూర్, ఢిల్లీలోని చాందినీ చౌక్‌బీ తెలంగాణలో వనస్థలిపురం, పంజాబ్ లో పాటియాలా మరియు పుదుచ్చేరిలో కొత్త షోరూములు ప్రారంభించబడుతున్నాయని తెలియజేసారు. మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహమ్మద్ మాట్లాడుతూ 'మేక్ ఇన్ ఇండియా- మార్కెట్ టు ది వరల్డ్' అనే చొరవను ప్రవేశపెట్టడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో మేము గొప్ప పురోగతిని సాధించామన్నారు. ఈ ఘనత మనకే కాదు, మలబార్ బ్రాండ్ ఉన్న 14 దేశాల్లోని ఆభరణాల ప్రేమికులకు అంతులేని ఆనందాన్ని కలిగిస్తుంది. మేము పది కొత్త షోరూములను ప్రారంభిస్తున్న సందర్భంగా, మా ప్రయత్నాలకు మద్దతు అందిస్తున్న మా విలువైన కస్టమర్లకు ఇది సాధ్యం చేయడంలో కీలక పాత్ర పోషించిన బృంద సభ్యులు మరియు పెట్టుబడిదారులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి కొత్త మలబార్ షోరూము ప్రారంభంతో, ప్రపంచంలో నంబర్ వన్ జ్యువెలరీ మరియు లగ్జరీ బ్రాండ్గా ఎదగాలనే మా లక్ష్యానికి మరింత చేరువ అవుతున్నామన్నారు. రానున్న మూడేళ్లలో మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా తమ ఉద్యోగుల సంఖ్యను లక్షకు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన పార్టీల భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాము అధైర్య పడవద్దని చెప్పి సంఘీభావం తెలిపారు. అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలకు నిరసనగా అవనిగడ్డలో గురువారం భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షలలో జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటశాల మండల పార్టీల అధ్యక్షులు పాల్గొని నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాదివాడ వెంకట కృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు వారి ప్రధానమైన కోర్కెలు అమలు చేయాలని పోరాటం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ప్రభుత్వం మెమో నెం 1214 ద్వారా భవన కార్మికుల యొక్క వెల్ఫేర్ సంఘాన్ని రద్దు చేసి ఈ సంఘాన్ని నడపడం చాలా భాదాకరమైన విషయం అని అన్నారు. గతంలో ఈ ప్రభుత్వం భవన కార్మికుల సంక్షేమ సంఘం ద్వారా వారికి కావలసిన అవసరాలను తీర్చుకునే వెసులుబాటు ఉండేదని, అయితే ప్రభుత్వం నూతన జీవో తీసుకువచ్చి వారి యొక్క హక్కులను, స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని పక్కన ఉన్న తెలంగాణా రాష్ట్ర భవన కార్మికుల విషయంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని, ముఖ్యంగా ఒక భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి 6 లక్షల రూపాయల ప్రమాధ బీమా అందించి కుటుంబానికి అండగా నిలుస్తుందని భవన కార్మికులు సహజంగా మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ఆ కుటుంబంలో వివాహ కానుక, కార్మికుడికి కావలసిన పనిముట్లు కూడా ప్రభుత్వం ఇచ్చి అండగా నిలుస్తుందని, అదే విధంగా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అండగా నిలుస్తుంటే ఇక్కడ వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 30 లక్షల మంది కార్మికులకు కన్నీరు తెప్పిస్తుందని, కార్మికుల యొక్క సంక్షేమాన్ని నవరత్నాల్లో చేర్చి వారి హక్కులను కాలరాస్తుందని, రాష్ట్రంలో వివాహ కానుక క్రింద భవన కార్మికుల కుటుంబంలో 18 సంవత్సరాల వయస్సు నిండి 10 వ తరగతి పాస్ అవ్వాలనే నిబంధన పెట్టి వివాహ కానుకలకు తూట్లు పొడుస్తుందన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద భవన కార్మికులు వారి పిల్లలను చదివించుకోలేని పరిస్థితిలో ఉంటే 10 వ తరగతి పాస్ అయితేనే వివాహ కానుక ఇస్తామనడం పిచ్చి ఆలోచనగా చెప్పాలన్నారు. ప్రమాద భీమా క్రింద ప్రస్తుత జీవోలో కుటుంబంలో ప్రధానమైనటువంటి వ్యక్తి చనిపోతే భీమా వర్తించే విధంగా నిబంధన పెట్టడం బాధాకరం అని భవన కార్మికుల సంక్షేమ సంఘంలో ఆ కుటుంబంలో ఏ వ్యక్తి చనిపోయిన ప్రమాధభీమా వచ్చే సదుపాయం ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం అర్థంలేని ఆలోచనలతో వారి యొక్క సంక్షేమ సంఘాన్ని రద్దు చేసి 2 వేల కోట్ల రూపాయలు వారి యొక్క కష్టార్జితాన్ని ప్రభుత్వం వాడుకోవడం భాధకరమైన విషయం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెం 1214 ను రద్దు చేసి వారి యొక్క సంక్షేమ బోర్డును పున: నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీరేవరకు పార్టీ తరుపున అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, అన్నపరెడ్డి ఏసుబాబు, మత్తి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొనగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలలో పాల్గొన్న నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికుల సమన్వయ కర్త యాసం శ్రీనివాసరావు, చల్లపల్లి మండల భవన నిర్మాణ కార్మికులు నెరుసు నాగేశ్వరరావు, ముచ్చుల రామకృష్ణ, కర్రా ఆనంద్ కుమార్, కె నాంచారయ్య,సిరివెళ్ళ రాజశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు

విశాలాంధ్ర- కంచికచర్ల: మండల కేంద్రమైన కంచికచర్ల పట్టణంలో గొట్టుముక్కల రోడ్డు నందు వుస్తేల నరసింహారావు భవనం నందు కెనరా బ్యాంక్ బ్రాంచ్ ని గురువారం జనరల్ మేనేజర్ రవి వర్మ,ఎంపీడీవో దీప్తి,డీజీఎం విజయలక్ష్మి ప్రారంభించారు. బ్యాంక్ ప్రారంభించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ సేవలను కంచికచర్ల వీర్లపాడు మండల ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని కెనరా బ్యాంక్ వారు కోరారు. వ్యవసాయ రుణాలకు ప్రాధాన్యం ఉం టుందన్నారు. ప్రతిరోజూ గోల్డ్ రుణాలు అందిస్తు న్నామన్నారు. కెనరా బ్యాంక్ అన్ని వర్గాలకు చేయూతనందిస్తుందన్నారు. వాహనాలు, ఇళ్లు, బిజినెస్, డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం హెూం లోన్ చెక్కును జనరల్ మేనేజర్ రవి వర్మ, ఎంపీడీవో దీప్తి , డిజిఎం విజయలక్ష్మి, బ్రాంచ్ మేనేజర్ జగదీష్ లు కలిసి బ్యాంకు కస్టమర్ రవిశంకర్ కు హెూమ్ లోన్ చెక్కును అందించారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ ఫణీందర్‌కుమార్,రవి వర్మ, కంచికచర్లఎంపీడీవో దీప్తి, డీజీఎం విజయలక్ష్మి, బ్యాంకు మేనేజర్ జగదీష్,వైసిపి నాయకులు నన్నపనేని నరసింహారావు, కాలవ వాసుదేవ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది మంద వజ్రయ్య, బ్యాంకు సిబ్బంది, వినియోగ ధారులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారి బోనాల మహోత్సవం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో వేంచేసియున్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయ లో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం లో భాగంగా 28తేది బుధవారం ఉదయం అమ్మ వారి మూలవిరాట్ కి పంచామృతద్రవ్య అభిషేకం,రెండవ రోజు గురువారం బోనాల వార్షికోత్సవం పురస్కరించుకొని ఉదయం 10 గంటల నుంచి మహిళా భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు,మార్చి 1వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు సాముహిక కుంకుమార్చన సాయంత్రం 6 గంటలకు సౌందర్య లహరి పారాయణం7.30 నిమిషాలకు అమ్మవారి ఉయ్యాల సేవ జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ బాబీ తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మాఘ మాసంలో అమ్మవారికి బోనాల మహెూత్సవం నిర్వహించడం జరిగిందని,ఈ మహెూత్సవంలో అమ్మవారు ముదు రోజుల పాటు ప్రత్యేక అలంకరణలతో దర్శనం ఇవ్వడం జరిగిందన్నా రు. అలాగే భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాకాని పవన్ కుమార్,హనుమంత్ సుమన్ శర్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం కమిటీ, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివాదాస్పదంగా పోతురాజు స్వామి దేవస్థానం

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణం మెయిన్ రోడ్ లో గల పోతురాజు స్వామి దేవస్థానం శంకుస్థాపన గురువారం వివాదాస్పదంగా మారింది. ఎటువంటి పర్మిషన్ లేకుండా శంకుస్థాపనను అడ్డుకొని మున్సిపల్ అధికారులు పోలీసులు సమాచారం అందించారు. తను సిబ్బంది తో రంగ ప్రవేశం చేసి ఎస్సై సూర్య శ్రీనివాస్ ఎంతో శాకచక్యంగా వ్యవహరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మున్సిపల్ కార్యాలయం సంబంధించిన కమిషనర్ మరియు చైర్పర్సన్ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని ఎస్ ఐ హెచ్చరించారు. పెడనలో దేవాలయం మాది అంటే మాది అని పట్టణానికి చెందిన శిష్ట కర్ణ కులస్తులు ఇటు కాపు కులస్తులకు,అటు శిష్ఠ కర్ణ కులస్తులకు సర్ది చెప్పి దేవాలయం ఎవరిది అనేది తమ పెద్దల సమక్షంలో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఇరు వర్గాలకు ఎస్సై హెచ్చరించి అక్కడి నుండి పంపించి వేశారు.

జగన్ నొక్కేవి ఉత్తుత్తి బటన్లు- గోపు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నొక్కేవి ఉత్తుత్తి బటన్లు అని, త్వరలో రైతులు వీరికి బుద్ధి చెబుతారని కృష్ణాజిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరులోని తన స్వగ్రహమందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని తుంగలో తొక్కి రైతుల వెన్ను విరిచాడని, నాడు ఎన్నికల్లో రైతుల కోసం ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కడుతుందని కల్లబొల్లి మాటలు చెప్పి ఒక్క రూపాయి కూడా కట్టనందున కృష్ణా జిల్లాలో 93 వేల హెక్టార్ల పంట నష్టం వస్తే ఒక్క రూపాయి కూడా ఇన్సూరెన్స్ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. చంద్రబాబు హయాంలో రైతులకు సున్నా వడ్డీకి మూడు లక్షల వరకు రుణం మంజూరు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం లక్ష రూపాయలవరకు మాత్రమే 0 వడ్డీ పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారని, అది కూడా అమలు చేయడం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో 70 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టును ఇంతవరకు పూర్తి చేయలేదని, ఇటువంటి దగాకోరు ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతులు దివి మహేష్, జి. వెంకటరమణ, చిద్ది రెడ్డి కొండ, యవన నాయుడు, జి. నరేష్ కుమార్, తదితర రైతులు పాల్గొన్నారు.

దత్త పుత్రుడు పుత్రుడిపై టీడీపీ ఆధారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తనపై తనకు నమ్మకం లేక చంద్రబాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ పై అధారపడుతున్నాడని ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆసీఫ్ అన్నారు. విజయవాడ 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రహమతునిసా ఆధ్వర్యంలో గడపగడపకు మన ఆసిఫ్ కార్యక్రమంలో భాగంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీతో కలిసి గురువారం డివిజన్‌లో నాలుగు స్తంభాల సెంటర్ బాలాజీ క్యాంటీన్ కొండ ప్రాంతం నుండి ప్రారంభించి జొన్న కోట్ల వారి వీధి బోరుగడ్డ వారి వీధి సి ఎస్ ఎ చర్చ్ వీధి ఈటే వారి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేశాం కాబట్టే ధైర్యంగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావాన్ని పూరించారన్నారు. మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండని ప్రజలను అడుగుతున్న దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. సంక్షేమానికి అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వం తమదన్నారు. మహిళా సంక్షేమంతో పాటుగా, విద్యావైద్య రంగాల్లో అనేక సంస్కరణలను తీసుకొచ్చిన పరిపాలనాదక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలు మూడో సారి తమ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగరంలో మూడు నియోజకవర్గాల్లో తమ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందన్నారు. పశ్చిమంలో తమ పార్టీ అద్భుతమైన మెజార్టీని సాధించనుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, కార్పొరేటర్లు ఎండి ఇర్ఫాన్, వైసీపీ నేతలు బాజీ బాబా, మట్టి కోటేశ్వరరావు, బొమ్మ మధు, మండల శీను, వినోద్ పాల్, ఎస్ కే అనీష్. సాంబిరెడ్డి శంకర్ రెడ్డి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

రథయాత్ర నేపథ్యంలో జనసేన నాయకుడు గయాసుద్దీన్ అరెస్ట్, విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తన ప్రజా రథయాత్ర ద్వారా ప్రజలను కలిసేందుకు సంసిద్ధులవుతున్న జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ ఛైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా)ను రథయాత్రకు ముందస్తు అనుమతి లేదన్న కారణంతో భవానిపురం పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఉదయం భవానీపురంలోని గయాసుద్దీన్ కార్యాలయం వద్ద ఆయనను అరెస్టు చేసిన భవానిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తన సిబ్బందితో భవానిపురం పోలీస్ స్టేషన్‌క తరలించారు. గయాసుద్దీన్ అరెస్టు వార్త తెలిసిన వెంటనే పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పరిస్థితిని తెలుసుకున్నారు. జనసేన నాయకులు గయాసుద్దీన్ అరెస్ట్ విషయమై విజయవాడ వెస్ట్ ఏసీపీని జనసేన నాయకులు అడుగగా గయాసుద్దీన్ రథయాత్రకు పోలీసుల అనుమతి లేదన్నారు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా ఆయనను అరెస్టు చేయడం జరిగిందన్నారు. తర్వాత విడుదల చేస్తామని చెప్పారు. కాగా కొద్దిసేపటి తరువాత పోలీసులు విడుదల చేయడంతో గయాసుద్దీన్ పలువురు జనసేన నాయకులు ,కార్యకర్తలు, తన అభిమానులతో కలిసి తిరిగి తన కార్యాలయానికి చేరుకున్నారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తిలేదు : విక్టర్‌ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలి అంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని, ఆరోగ్యానికి మించిన అస్తి లేదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో అను గ్రూప్ హాస్పిటల్స్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్ ను ఆయన ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యా, వైద్యం, గృహనిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని,ప్రభుత్వ ప్రాథమిక పాటశాలల్లో ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశ పెట్టడం, ఆరోగ్య సురక్ష కార్డులు జారీ చేసి ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం, పేదలకు ఇళ్ల స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ప్రాధాన్యతలు తెలుస్తున్నాయి అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ భాష ను నేర్చుకోవడం అనేది చాలా అవసరం అని, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాక్షించారు. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి మాట్లాడుతూ 1600 వందల మంది పిల్లలు విశ్వవిద్యాలయం లో విద్య ను అభ్యసిస్తుంటే ఇక్కడ ఆసుపత్రి సౌకర్యం లేని విషయాన్ని గుర్తించి,వెంటనే స్టాఫ్ నర్స్ ని నియమించి,వారంలోఒకరోజు ప్రముఖ వైద్యులు ఇక్కడ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు ఇక్కడ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, పరిశోధనా విభాగం సమన్వయకర్త డా ఎస్ ఉష, చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్, అను గ్రూప్ హాస్పిటల్స్ వైద్యులు ప్రసంగించారు. తొలుత మెగా వైద్య శిబిరం ను ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు స్వరూపా, రవి, సేషా రెడ్డి, గోపి, కవిత, సుజయ్, శాంతి కృపా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఆలయంలో వన మహోత్సవం

విశాలాంధ్ర-అవనిగడ్డ : పురాతన దేవాలయంగా పురొందిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో మాఘ బహుళ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ దర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు మహోత్సవ కార్యక్రమం నిర్వహించగా కోయంబత్తూర్ నుండి కొబ్బరి మొక్కలు తీసుకురాగా వాటిని నాటారు. 2 సంవత్సరాల్లో కొబ్బరి కాయలు వస్తాయని, మొక్కకు 10 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు చేతికి కాయలు అందుతాయని భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, రచయిత్రి దివి ఝాన్సీ, అనీల్ కుమార్ తో పాటు పలువురు అర్చకులు పాల్గొన్నారు